

TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-222 | పేజీలు:-4 | శనివారం 25- 07 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## గడువుకు రెండేళ్ల ముందే.. బంగ్లాదేశ్ అధ్యక్షుడు రాజీనామా

- అధ్యక్ష పదవికి మహమ్మద్ షహబుద్దీన్ రాజీనామా
- ప్రభుత్వంతో విభేదాలు, షేక్ హసీనాతో సంబంధాలే కారణమని ఆరోపణలు
- డిసెంబర్‌లో స్వదేశానికి వస్తానని షేక్ హసీనా ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తన పదవికి - మిగతా 2 లో

## లండన్ లగ్జరీ హోటల్‌లో సౌదీ రాకుమారుడి మృతి

- మద్యం, డ్రగ్స్ కలిపి తీసుకోవడంతో ప్రమాదవశాత్తు మరణించినట్లు నిర్ధారణ
- రక్తంలో అధిక స్థాయిలో ఆల్కహాల్, యాంగ్జైటీ మందులు ఉన్నట్లు గుర్తింపు
- ఇది ఆత్మహత్య కాదని, ఎలాంటి కుట్ర జరగలేదని యూకే కోర్టు స్పష్టం



సౌదీ అరేబియాకు చెందిన 29 ఏళ్ల యువరాజు అబ్దుల్లా బిన్ ఫహద్ లండన్‌లోని ఒక విలాసవంతమైన హోటల్‌లో కన్నుమూయడంపై - మిగతా 2 లో

## నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు



- విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోందన్న బండి సంజయ్
- నీట్ ఘటనపై మోదీ తీవ్రంగా కలత చెందారని వ్యాఖ్య
- ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారన్న బండి సంజయ్

ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?



- బీజేపీతో బీఆర్ఎస్ పార్టీకి లోపాయకారీ ఒప్పందం ఉందన్న మహేశ్ గౌడ్
- వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపణ
- రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శ

ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు - మిగతా 2 లో

# డ్రగ్స్ నిరోధానికి కఠిన నిబంధనలు తీసుకురావాలి

- డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని
- ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.
- డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది.



హైదరాబాద్, జులై 24: డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు కఠిన నిబంధనలు తీసుకురావాలని ఉన్నతాధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్ నిరోధంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధం, భద్రత కమిటీలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నియంత్రణకు సంబంధించి ఆయా సంస్థల యాజమాన్యాలను బాధ్యులను చేయాలని స్పష్టం చేశారు. క్యాంపస్ లోపల డ్రగ్స్‌కు 2లో

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

- 10 ఏళ్ల జైలు, 10 కోట్ల జరిమానా?
- మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్.. రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు!
- పేపర్ లీక్‌లపై ప్రధాని మోదీ కీలక వీడియో సందేశం
- ఒక్కసారిగా 10 లక్షల మంది పెరిగిన ఇన్‌స్టా ఫాలోవర్లు
- మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్లకు చేరిక
- దోషులకు కఠిన శిక్షలు తప్పవని విద్యార్థులకు హామీ
- ప్రపంచంలోనే అత్యధిక ఫాలోవర్లు ఉన్న నేతగా మోదీ



ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయంపై ఆయన ఇచ్చిన భరోసాకు ప్రజల నుంచి విస్తృత ఆమోదం లభించిందనడానికి నిదర్శనంగా.. 2లో

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు నీట్‌పై చర్చ ఉండదన్న రాహుల్
- నీట్ వివాదంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సభలో తన మైక్‌ను లాగేసుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపణ
- విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్
- మంత్రి రాజీనామా డిమాండ్‌తో పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్టంభన

నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా - మిగతా 2 లో

## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ



- జూలై 27న ఢిల్లీలో జరిగే నిరసనలో పాల్గొననున్న బెంగాల్ మాజీ సీఎం
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలోని యువత ఉద్యమానికి మద్దతు
- లోక్‌సభలో టీఎంసీ డిప్యూటీ లీడర్‌గా సౌగతా రాయ్ నియామకం

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ - మిగతా 2 లో

## విద్యార్థులతో చంద్రబాబు, లోకేశ్ మధ్యాహ్న భోజనం



- రంపచోడవరంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్... హాజరైన చంద్రబాబు, లోకేశ్
- మధ్యాహ్న భోజనం నాణ్యతను విద్యార్థులను అడిగి స్వయంగా తెలుసుకున్న వైనం
- పోషకాహార లోపం నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచన
- ఉదయం రాగి మాల్ట్, మధ్యాహ్నం చిక్కీ ఇస్తున్నామన్న మంత్రి లోకేశ్
- విద్యార్థుల కోరిక మేరకు వారితో కలిసి ఫొటోలు దిగిన ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న - మిగతా 2 లో

## కాక్రోచ్ జనతా పార్టీపై వేణుస్వామి జోస్యం



- కాక్రోచ్ జనతా పార్టీతో బీజేపీకి తీవ్ర నష్టం తప్పదన్న వేణుస్వామి
- రాజకీయ నష్టంలో 90 శాతం బీజేపీకేనని సంచలన అంచనా
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఖాయమని జోస్యం

దేశవ్యాప్తంగా పరీక్షల అక్రమాలపై యువత చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో వెలుగులోకి - మిగతా 2 లో

# ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు

- తల్లి, చెల్లిని గౌరవించని వారు రాజకీయాలకు అనర్హులన్న సీఎం
- డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యను ప్రస్తావిస్తూ గత పాలనపై విమర్శలు
- పిల్లలకు చదువును మించిన గొప్ప ఆస్తి మరొకటి లేదని స్పష్టీకరణ
- ప్రభుత్వ బడులపై నమ్మకంతో లక్షా పది వేల మంది చేరారని వెల్లడి
- ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభం




తల్లిని, సొంత చెల్లిని గౌరవించని వారు సమాజానికి ఏం మేలు చేస్తారని, అలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి అనర్హులని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కనీస విలువలు లేని వారు రాజకీయాల్లో 2లో

## విద్యార్థులతో చంద్రబాబు, లోకేశ్ మధ్యాహ్న భోజనం

మొదటిపేజీ తరువాయి - భోజనం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) కార్యక్రమం అనంతరం వారు స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనశాలలో కూర్చుని వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న ఆహారం నాణ్యత గురించి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆరా తీశారు. "భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా?" అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, విద్యార్థుల్లో విటమిన్ లోపాలను నివారించేందుకు పోషకాల కూడిన ఆహారాన్ని అందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సూచనలపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, ప్రభుత్వం ఇప్పటికే ఆ దిశగా చర్యలు తీసుకుంటోందని వివరించారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. అల్పాహారంగా ఏమైనా అందిస్తున్నారా అని సీఎం అడగగా, ఉదయం పూట రాగి మాల్ట్, మధ్యాహ్న భోజనంతో పాటు చిక్కీ కూడా అందిస్తున్నామని లోకేశ్ బదులిచ్చారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచన చేశారు. విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో స్నాక్‌గా చిక్కీలు అందించే ఏర్పాటు చేస్తే మరింత బాగుంటుందని సూచించారు. భోజనం అనంతరం పలువురు విద్యార్థులు ముఖ్యమంత్రితో ఫొటోలు దిగాలని ఉందని కోరారు. వారి అభ్యర్థనకు వెంటనే స్పందించిన చంద్రబాబు, విద్యార్థులతో ప్రత్యేకంగా ఫొటోలు దిగి వారిని ఆనందపరిచారు. సీఎం, మంత్రి నేరుగా తమతో కలిసి భోజనం చేయడం, ఆప్యాయంగా పలకరించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## కాక్రోచ్ జనతా పార్టీపై వేణుస్వామి జోస్యం

మొదటిపేజీ తరువాయి - వచ్చిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ)పై ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పార్టీ ఆవిర్భావం వల్ల ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని అధికార భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన జోస్యం చెప్పారు. సీజేపీ జాతక రీత్యా గ్రహగతులు బలంగా ఉన్నాయని, ఇది భవిష్యత్తులో బీజేపీకి గట్టి సవాలుగా పరిణమించనుందని విశ్లేషించారు. ఓ సందర్భంలో యువతను ఉద్దేశించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ 'బొద్దింకలు' అని పోల్చడంతో, ఆ వ్యాఖ్యలకు నిరసనగా ఈ ఉద్యమం రూపుదిద్దుకుంది. బోస్టన్‌లో ఉన్నత విద్యనభ్యసిస్తున్న అభిజీత్ దీప్కే అనే విద్యార్థి దీన్ని ఒక క్రమబద్ధమైన ఉద్యమ కార్యాచరణగా మలిచారు. ప్రస్తుతం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. తాజాగా సీజేపీ జాతకాన్ని విశ్లేషించిన వేణుస్వామి, ఆ పార్టీ కుండలిలో బుధాదిత్య యోగం, కాలసర్ప రాజయోగం ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు ఈ ఉద్యమానికి విశేష ప్రజాదరణ లభిస్తుందని ఆయన అంచనా వేశారు. ఒకవేళ ఈ ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే, అది అంతిమంగా బీజేపీకే ఎదురుదెబ్బగా మారుతుందని ఆయన హెచ్చరించారు. కాక్రోచ్ జనతా పార్టీ వల్ల చేకూరే రాజకీయ నష్టంలో దాదాపు 90 శాతం బీజేపీకే ఉంటుందని ఆయన వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ క్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని, అలాగే సీజేపీకి చెందిన ముగ్గురు కీలక నేతలు జైలుకు వెళ్లే అవకాశం ఉందని వేణుస్వామి విశ్లేషించారు.

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో కేసీఆర్ ఎందుకు లేరు?

మొదటిపేజీ తరువాయి - పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు. నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు. నీళ్ల ప్రాజెక్టుల గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని, కానీ వారి పాలనలో నీళ్ల పేరుతో జరిగిన భారీ దోపిడీ, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు.c

## జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ పార్టీ నిరసనలో పాల్గొననున్న మమతా బెనర్జీ

మొదటిపేజీ తరువాయి - ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జాతీయ రాజకీయాల్లో మరోసారి కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమవుతున్నారు. పోటీ పరీక్షల్లో సంస్కరణలు కోరుతూ యువత చేపట్టిన ఉద్యమానికి ఆమె తన మద్దతు ప్రకటించారు. ఇందులో భాగంగా, జూలై 27న ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొంటానని శుక్రవారం వెల్లడించారు. ఇదే సమయంలో, లోక్‌సభలో టీఎంసీ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడిగా సీనియర్ నేత సౌగతా రాయ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. బీర్భూమ్ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన నటి, రాజకీయ నాయకురాలు శతాబ్ది రాయ్ స్థానంలో సౌగతా రాయ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో, ఆ పార్టీకి చెందిన 20 మంది ఎంపీలు త్రిపుర కేంద్రంగా పనిచేసే 'నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా'లో చేరారు. వారిలో శతాబ్ది రాయ్ కూడా ఉన్నారు. మూడు రోజుల క్రితం కోల్‌కతాలో జరిగిన తృణమూల్ కాంగ్రెస్ అమరవీరుల దినోత్సవ ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగించారు. తాను త్వరలో కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలో పాల్గొంటానని ఆ సందర్భంగా వెల్లడించారు. తాజాగా, ఆ నిరసనలో పాల్గొనే తేదీని ఆమె ఖరారు చేశారు. తన ఢిల్లీ పర్యటనలో మమతా బెనర్జీ కేవలం సీజేపీ నేతృత్వంలోని ఉద్యమంలో పాల్గొనడానికే పరిమితమవుతారా లేక వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులతో, ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనాయకత్వంతో సమావేశాలు నిర్వహిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

## గడువుకు రెండేళ్ల ముందే బంగ్లాదేశ్ అధ్యక్షుడు రాజీనామా



మొదటిపేజీ తరువాయి - రాజీనామా చేశారు. ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మరో రెండేళ్ల సమయం ఉండగానే ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే, అనారోగ్య కారణాల వల్లనే ఆయన పదవి నుంచి తప్పుకున్నారని స్థానిక మీడియా వెల్లడించింది. ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వంతో విభేదాలు, మాజీ ప్రధాని షేక్ హసీనాతో ఉన్న సన్నిహిత సంబంధాలే ఈ రాజీనామాకు ప్రధాన కారణాలని తెలుస్తోంది. 2024లో విద్యార్థి ఉద్యమం నేపథ్యంలో అధికారాన్ని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా, డిసెంబర్‌లో స్వదేశానికి తిరిగి వస్తానని ఇటీవలే ప్రకటించారు. ఈ ప్రకటన వెలువడిన కొద్ది రోజులకే అధ్యక్షుడు రాజీనామా చేయడం గమనార్హం. 2023లో షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ మద్దతుతో షహబుద్దీన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత, ఆ నాటి పాలనకు సంబంధించి కీలక రాజ్యాంగ పదవిలో కొనసాగుతున్న చివరి వ్యక్తి ఆయనే. ఆయన పదవీకాలం 2028 ఏప్రిల్ వరకు ఉన్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ముందుగానే తప్పుకోవాలని నిర్ణయించుకున్నారు. షేక్ హసీనా పదవీచ్యుతురాలైనప్పటి నుంచి షహబుద్దీన్ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు గతంలోనే సంకేతాలిచ్చారు. తాజాగా ఆయన రాజీనామా చేయడంతో, బంగ్లాదేశ్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం పార్లమెంట్ స్పీకర్ హఫీజుద్దీన్ అహ్మద్ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు

మొదటిపేజీ తరువాయి - కొనసాగడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని ఆయన అన్నారు. పోలవరం జిల్లా రంపచోడవరంలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న చంద్రబాబు, గత ప్రభుత్వ హయాంలో అరాచకాలు జరిగాయంటూ ధ్వజమెత్తారు. ఈ నియోజకవర్గంలోనే ఒక దళిత డ్రైవర్‌ను దారుణంగా హత్య చేసి, మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన నేతలు రాజకీయం చేశారని, అలాంటి దుర్మార్గాలను ప్రజలు మరిచిపోకూడదని పిలుపునిచ్చారు. మంచిని ప్రోత్సహించి, చెడును నిలదీసినప్పుడే సమాజంలో మార్పు వస్తుందని ఆయన స్పష్టం చేశారు. తాము రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి కూటమిగా పనిచేస్తుంటే, కొందరు మాత్రం కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పిస్తే, దానిపైనా విమర్శలు చేస్తూ నియామకమైన టీచర్ల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, అధికారులు గానీ, నేతలు గానీ ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థ ప్రాధాన్యతను వివరిస్తూ.. పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వగలిగే శాశ్వతమైన, గొప్ప ఆస్తి చదువేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే విద్యాశాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రభుత్వ బడులపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, అందుకే ఈ ఏడాది ప్రైవేట్ పాఠశాలల నుంచి లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశాలకు తల్లులతో పాటు తండ్రులు కూడా తప్పనిసరిగా హాజరై తమ పిల్లల ప్రగతిని సమీక్షించుకోవాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు హాస్టళ్లు, గురుకులాల్లో డైట్ ఛార్జీలను 10 శాతం పెంచామని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ అందిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని గత ప్రభుత్వానికి భిన్నంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని గుర్తుచేశారు. రాష్ట్రం రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను ఆపలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తల్లికి వందనం నిధులను ఇప్పటికే తల్లుల ఖాతాల్లో జమ చేశామని, ప్రతి నెలా ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2.0 కింద గ్యాస్ సిలిండర్లు వంటి హామీలను నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఆగస్టు నుంచి 'సంజీవని' హెల్త్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని, ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. సభలో పలువురు విద్యార్థులు తమ లక్ష్యాలు, ఆశయాలను వెల్లడించగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వారిని అభినందించారు. తాను భవిష్యత్తులో ఐఏఎస్ అధికారిగా మారి ముఖ్యమంత్రికి రిపోర్ట్ చేస్తానని చెప్పిన విద్యార్థి సాత్విక్‌ను సీఎం ప్రత్యేకంగా అభినందిస్తూ, అతని సంకల్పం తప్పకుండా నెరవేరుతుందని ఆకాంక్షించారు. "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు అచీవ్" అనేది తాను ఎప్పుడూ చెప్పే సందేశమని పేర్కొన్న సీఎం... పిల్లలను ప్రోత్సహించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. విద్యార్థుల ఆలోచనలు, అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా వారితో నిరంతరం సంభాషించాలని సూచించారు.

## నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు. నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు. ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు. నిరసనల పేరుతో పోలీసులపై, మహిళా జర్నలిస్టులపై అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దాడులు చేశారని విమర్శించారు. ఈ హింసలో 118 మంది పోలీసుల తలలు పగిలి తీవ్ర గాయాలైనా, అత్యంత సంయమనం పాటిస్తూ ఫైరింగ్ చేయలేదని, శాంతిభద్రతల రక్షణ కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో చెలరేగిన ఈ ఉద్రిక్తతల వెనుక విదేశీ కుట్ర కోణం ఉందని బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలో విష ప్రచారం చేస్తూ, దేశంలో అశాంతిని రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని వెల్లడించారు. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భారత్‌లో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను తక్షణమే బ్లాక్ చేసిందని బండి సంజయ్ తెలిపారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ

మొదటిపేజీ తరువాయి - చేసే వరకు లోక్‌సభలో ఎలాంటి చర్చకూ ఒప్పుకునేది లేదని విపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ శుక్రవారం స్పష్టం చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించాకే తదుపరి సంభాషణ ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ వాయిదా పడిన కాసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతకుముందు, పేపర్ లీకేజీల అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రకటించారు. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు తెస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ చర్చకు సహకరించాలని రిజిజు కోరారు. అనంతరం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, తన మైక్‌ను లాగేసుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల తరఫున విపక్షాలు మూడు ప్రధాన డిమాండ్లు చేస్తున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అవి:

1. "అవినీతిపరుడైన" విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.
2. నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసి, కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.
3. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలి.

"ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించే వరకు మేం ఎలాంటి చర్చలు జరపబోం," అని రాహుల్ దృఢంగా చెప్పారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి నీట్-యూజీ పరీక్ష పత్రాల లీకేజీ అంశం పార్లమెంటును కుదిపేస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెచ్చామని చెబుతున్నప్పటికీ, మంత్రి రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ వివాదంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

## లండన్ లగ్జరీ హోటల్‌లో సౌదీ రాకుమారుడి మృతి

మొదటిపేజీ తరువాయి - స్పష్టత వచ్చింది. మితిమీరిన మద్యం, మాదకద్రవ్యాల వల్లే ఆయన ప్రమాదవశాత్తు మరణించినట్లు యూకే దర్యాప్తులో తేలింది. ఈ మరణంలో ఎలాంటి కుట్ర కోణం లేదని, ఇది ఆత్మహత్య కూడా కాదని స్థానిక కోర్టు స్పష్టం చేసింది. గతేడాది చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి విచారణలో తాజాగా కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. 2025 నవంబర్ 25న లండన్‌లోని కెన్సింగ్టన్ ప్రాంతంలో ఉన్న మారియట్ హోటల్ గదిలోని బాత్రూమ్‌లో ప్రిన్స్ అబ్దుల్లా అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. పారామెడికల్ సిబ్బంది ఆయనను పరీక్షించి, అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారు. ఇన్నర్ వెస్ట్ లండన్ కరోనర్ కోర్టులో జరిగిన విచారణలో దిగ్భ్రాంతికర విషయాలు వెల్లడయ్యాయి. టాక్సికాలజీ నివేదిక ప్రకారం, ఆయన రక్తంలో బ్రిటన్ చట్టబద్ధమైన డ్రైవింగ్ పరిమితి కంటే మూడు రెట్లు అధికంగా మద్యం ఉన్నట్లు తేలింది. దీనితో పాటు ఆయన శరీరంలో 'జీహెచ్‌బీ' వంటి పార్టీ డ్రగ్స్, గంజాయి ఆనవాళ్లు, ఆందోళనను తగ్గించే 'జానాక్స్' ఔషధాల మోతాదు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వీటన్నింటి మిశ్రమ ప్రభావంతో గుండెపోటు రావడమే మరణానికి కారణమని కోర్టు నిర్ధారించింది. ప్రిన్స్ అబ్దుల్లా కొంతకాలంగా మద్యపానంతో పాటు జానాక్స్ వంటి ఔషధాలకు బానిసయ్యారని, ఇందుకోసం ఆయన చికిత్స కూడా పొందినట్లు విచారణలో వెల్లడైంది. చికిత్సలో భాగంగా 2025 ఆగస్టులో ఆయన 'డిటాక్స్' ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అయితే, ఆయనకు ఆత్మహత్య చేసుకునే ఆలోచనలు లేవని వైద్యులు కోర్టుకు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, ఘటనకు ముందు రోజు రాత్రి ఆయన ఒంటరిగానే తన గదికి వెళ్లినట్లు నిర్ధారణ అయింది. 2025 డిసెంబర్ 2న సౌదీ రాయల్ కోర్టు ఆయన మరణాన్ని అధికారికంగా ప్రకటించగా, రియాద్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.

## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం



మొదటిపేజీ తరువాయి - రాత్రికి రాత్రే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో దాదాపు 10 లక్షల మంది కొత్త ఫాలోవర్లు చేరారు. దీంతో ఆయన మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్ల (10.1 కోట్లు) మైలురాయిని దాటింది. గురువారం రాత్రి ప్రధాని పోస్ట్ చేసిన ఈ సెల్ఫీ వీడియోలో, పేపర్ లీక్‌ల సమస్యపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న తీవ్రమైన ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు. గత రెండున్నర నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల కోసం ఎలాంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించామని, కేవలం ఐదు రోజుల క్రితం జులై 19న ఫలితాలు కూడా ప్రకటించామని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి ఆనందకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు. ఇంతటితోనే తమ ప్రభుత్వం సంతృప్తి పడదని, పరీక్షల అక్రమాలకు పాల్పడేవారికి కఠిన శిక్షలు విధించేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ఒక బలమైన ప్రతిపాదనను తాను వ్యక్తిగతంగా సిద్ధం చేశానని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం ప్రపంచ వేదికపై ప్రధాని మోదీకి డిజిటల్ మాధ్యమాల్లో ఉన్న భారీ ఆదరణను మరోసారి రుజువు చేసింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న రాజకీయ నాయకుడిగా, ప్రపంచ నేతగా ఆయన కొనసాగుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ఇతర ప్రముఖ అంతర్జాతీయ నేతలతో పోలిస్తే మోదీ ఫాలోవర్ల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ వీడియో ద్వారా అసమ్మతి తెలిపేవారితో చర్చకు సిద్ధమనే సంకేతం ఇస్తూనే, అవినీతిపై తన ప్రభుత్వ జీరో టాలరెన్స్ విధానాన్ని చాటుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలుదేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్-యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

# “మేము సైతం - విద్యార్థుల కోసం “

ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు మూసాపేట్ నుండి పెద్ద ఎత్తున తరలిన బిఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 24:** నీట్ (చీజుజు) ప్రశ్నాపత్రం లీకేజీకి నిరసనగా, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న తీరును ఎండగడుతూ ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరసన పై కేంద్రం ప్రభుత్వం దౌర్జన్యకాండను నిరసిస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నాకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతన్న తరుణంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మూసాపేట్ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి విభాగాల ప్రతినిధులు ధర్నా ప్రదేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల రాత్రింబవళ్ల కష్టాన్ని, వారి భవిష్యత్తును నీట్ పేపర్ లీకేజీ దారుణంగా దెబ్బతీసిందని మండిపడ్డారు. విద్యార్థుల పక్షాన పోరాడుతున్న వారిపై దౌర్జన్యాలు చేయడాన్ని మానుకొని, లీకేజీకి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బాబు రావు,తుకారాం, తూము మనోజ్, ఒగ్గు లింగం, చెరుకు సత్యనారాయణ, అరుణ్, కృష్ణ, నరేష్, అర్జున్ , వీరాచారి, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అక్షయ్ ,కర్క నిఖిల్, దుర్గా ప్రసాద్, అన్నవరం,సిద్దార్థ్, గిరీష్ , నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ద్వారా ప్రజలు ఓటును కాపాడుకోవాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 24:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం ప్రజలకు ఓటు హక్కు పై తమ ఓటును కాపాడుకోవాలని విజ్ఞప్తిని సూచించారు... ప్రధానంగా ఎస్ఐఆర్ జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు దయచేసి అలసత్వం వహించకుండా ఓటును కాపాడుకోవాలని ఒక్క 15 నిమిషాలు ఈ ఎస్. ఐ. ఆర్ ప్రక్రియకు కేటాయించి తప్పనిసరిగా అందుబాటులో ఉన్న బిఎల్ఎ, బిఎల్ఓ లను సంప్రదించాలని.. సందేహాలు ఉంటే తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని ఆయన అన్నారు... శని, ఆదివారాలు సెలవు దినాలు కాబట్టి ప్రతి ఒక్కరూ మీ ప్రాంతాల్లో ఉన్న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు వెళ్లి ఓటు కాపాడుకోవాలని సూచించారు...

# ఐ కిడ్స్ ప్రీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్



**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూలై 24:** శుక్రవారం లింగంపల్లి డివిజన్, డొయిన్స్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ కిడ్స్ ప్రీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవస్థాపకులు నరేందర్ యాదవ్ గారి ఆహ్వానం మేరకు పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవి కుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ ఏర్పాటు చేసిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రీ స్కూల్ అనేది పునాది లాంటిదని, ఇక్కడి నుండే నేర్చుకోవడం ప్రారంభిస్తారని, మెరుగైన సౌకర్యాలతో చిన్న పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నరేందర్ యాదవ్, మహేష్, విజయలక్ష్మి, ప్రమీల ,ప్రమోద్, మొదలగు వారు పాల్గొన్నారు.

# శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 24:** శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదినము సందర్భంగా బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిరుపేదలకు 2 వేల మందికి చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సాలువాలు బొకేలు, హోర్డింగ్స్ బదులుగా ఆ డబ్బులు నిరుపేదలకు ఉపయోగపడేటట్టు చేయాలన్న పిలుపుతో నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టామని.. కేటీఆర్ గారు ప్రతి నిమిషం పేదల గురించే ఆలోచిస్తారని తండ్రి కేసిఆర్ అడుగుజాడల్లో తనయుడు కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి దిశగా నాయకులందరినీ నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో..జనరల్ సెక్రెటరీ హరనాథ్.. సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలు పంపిణీ

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 24:** శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదినము సందర్భంగా బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిరుపేదలకు 2 వేల మందికి చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సాలువాలు బొకేలు, హోర్డింగ్స్ బదులుగా ఆ డబ్బులు నిరుపేదలకు ఉపయోగపడేటట్టు చేయాలన్న పిలుపుతో నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టామని.. కేటీఆర్ ప్రతి నిమిషం పేదల గురించే ఆలోచిస్తారని తండ్రి కేసిఆర్ అడుగుజాడల్లో తనయుడు కేటీఆర్ తెలంగాణ అభివృద్ధి దిశగా నాయకులందరినీ నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో..జనరల్ సెక్రెటరీ హరనాథ్.. సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# తూడుకుర్తి గురుకుల పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి

**జూలై 24 నిజం న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా: నాగర్ కర్నూల్ మండల కేంద్రంలోని తోడుకుర్తి గ్రామంలో గురుకుల నిర్మాణ పనుల నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష. తరగతి గదులు, హాస్టళ్లు, భోజనశాల, వంటశాల, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాల పరిశీలన.ప్రభుత్వ మ్యాప్ ఆధారంగా నిర్మాణ పనుల పరిశీలన. నాణ్యతలో రాజీ లేకుండా ఇంజినీరింగ్ ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం. నిర్ణీత గడువులో నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సూచన. గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి. నిర్మాణ పనుల పురోగతి, మిగిలిన పనులపై అధికారుల వివరణ.

**సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని**



**కలెక్టర్ ఆదేశాలు.**

తూడుకుర్తి పీహెచ్‌సీ నిర్మాణ పనుల పరిశీలన తూడుకుర్తి పీహెచ్‌సీ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి. నిర్మాణ పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం. నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడొద్దని అధికారులకు కలెక్టర్ స్పష్టం. తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, ప్రహరీ గోడ వంటి మౌలిక వసతులు కల్పించాలని సూచన. నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని ఆదేశం.గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం పీహెచ్‌సీ కీలకమన్న ఎమ్మెల్సీ. పరిసర గ్రామాల ప్రజలకు త్వరలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. నిర్మాణ పురోగతి, మిగిలిన పనులపై అధికారుల వివరాలు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేస్తామని అధికారుల హామీ.

# సహకార గుట్టు విప్పేదెప్పుడు?: డిపాజిట్ల రికార్డులపై మిస్టరీ!

కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధితులు..

మౌనమే సమాధానంగా అధికారుల ధోరణి!

వెంకటాపురం (నూగూరు), **జూలై 24 నిజం న్యూస్:** సామాన్యుల కష్టార్జితానికి రక్షణగా నిలవాల్సిన సహకార సంఘం, నేడు అనుమానాల నిలయంగా మారింది. తమ పొదుపు సొమ్ము సమాచారం కోసం వెంకటాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం తలుపు తడుతున్న బాధితులకు నిరాశే ఎదురవుతోంది. సొమ్ము చెల్లింపు గడువు ముగిసినా ఖాతాల వివరాలు చెప్పకపోవడం, రికార్డుల ప్రదర్శనకు అధికారులు వెనుకాడటం అనేక ప్రశ్నలకు తావిస్తోంది.

**సాక్ష్యాలు ఏవి?.. మూగనోము వెనుక అంతరార్థమేమిటి?**

గతంలో నమ్మకంతో ఇక్కడ డబ్బులు దాచుకున్న పేద రైతులు, సామాన్యులను సిబ్బంది నిత్యం కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. ఒకవేళ ఆ డిపాజిట్ల ప్రక్రియ ఇదివరకే పూర్తయి ఉంటే, దానికి సంబంధించిన నగదు పుస్తకాల పుటలు గానీ, చెల్లింపు పత్రాలు గానీ చూపించడంలో యంత్రాంగం ఎందుకు వెనకడుగు వేస్తోందనేది ప్రశ్నార్థకంగా మారింది. మూల ఖాతా పుస్తకాల నకళ్లు, నమోదు రిజిస్టర్లు అడిగిన ప్రతిసారీ పొంతన లేని సమాధానాలు ఇస్తుండటంతో... ఆ రికార్డులు అసలు సురక్షితంగా ఉన్నాయా లేదా అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఉన్నతాధికారుల తనిఖీలతోనే స్పష్టత!**

ఒక ప్రభుత్వ పరిధిలోని సహకార సమస్త దరఖాస్తుదారులకు కనీస స్పష్టత ఇవ్వకపోవడం అధికారుల పర్యవేక్షణా లోపాన్ని వేలెత్తి చూపుతోంది. ఈ వ్యవహారంపై జిల్లా సహకార శాఖ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, పూర్తిస్థాయి



ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు, నీటి సంరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం



జగదేవ్‌పూర్ **జూలై 24 నిజం న్యూస్:** సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మేజర్ గ్రామ పంచాయాతిలో ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎమ్ ఏ ఓ )యు వసంతరావు రైతులకు ఎల్-నినో ప్రభావం కారణంగా వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, కూరగాయలు మరియు ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకొని స్థిరమైన ఆదాయం పొందవచ్చని వివరించారు.అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ (వి బి జి రామ్ జి ) తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ కోసం చేపట్టాల్సిన ఇంకుడు గుంతలు, వ్యవసాయ చెరువులు, ఊటకుంటలు, బోర్‌బావుల పునరుద్దరణ నిర్మాణాలు వంటి వర్షపు నీటి సంరక్షణ చర్యల ప్రాధాన్యతను పోస్టర్ ద్వారా రైతులకు వివరించారు. గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం ద్వారా ఎల్-నినో ప్రభావాన్ని కొంతవరకు తగ్గించవచ్చని తెలిపారు.పశు వైద్యురాలు (వి ఏ ఎస్ )డా. శ్వేత ఎల్-నినో పరిస్థితుల్లో పశువులకు తగిన మేత నిల్వ, పశు ఆరోగ్య సంరక్షణ, వ్యాధుల నివారణ చర్యలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ మచ్చ గణేష్, పంచాయతీ కార్యదర్శి విద్యా వికాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతి కుమార్,ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, ఆరోగ్య శాఖ ప్రతినిధి జితేంద్ర రెడ్డి,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బుద్ధ నాగరాజు,వి బి జి రామ్ జి ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డు సభ్యులు భాస్కర్,టీ ఆంజనేయులు గౌడ్ గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల వివక్ష పై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

-ఘనంగా కూకట్ పల్లి మహాసభ

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 24:** తెలంగాణ ఉద్యమంలో త్యాగాలకు సిద్ధపడి పోరాడిన జర్నలిస్టులు పాలకుల వివక్ష కు, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు సక్రమంగా ఇవ్వలేని దుస్థితి నెలకొందని, దీనిపై రోడ్లెక్కి ఆందోళన చేయాల్సి దౌర్భాగ్యమైన పరిస్థితి రావడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సహించరానిదని, పాలకుల నిర్లక్ష్యం, వివక్షపై రాబోయే రోజుల్లో పాత్రికేయుల పోరాటం తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నదని, జర్నలిస్టులకున్న ఏకైక



సదుపాయం అయిన రైల్వే చార్జీలో 50 శాతం రాయితీని ఎత్తివేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై ఈనెల 27న “ఛలో పార్లమెంట్” కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధం కాదని, ఈ అపోహలతో జర్నలిస్టులు అయోమయంలో పడొద్దని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కూకట్ పల్లి కమిటీ ఎన్నిక**

ఈ మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి,ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు,సంయుక్త కార్యదర్శి గా నాగార్జున,కోశాధికారి గా షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్,సైదులు, శ్యాం సుందర్,జే. నవీన్, సుజాత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

# పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని ఏసీపీ అంబటి నర్సయ్య పరిశీలించారు



**జూలై 24 నిజం న్యూస్:** ఈ రోజు పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని వర్ధన్నపేట ఏసీపీ శ్రీ అంబటి నర్సయ్య గారు, పాలకుర్తి సీఐ శ్రీ జనకిరామ్ రెడ్డి గారితో కలిసి సందర్శించి పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను పోలీసు అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరిగిన తీరును, రహదారి పరిస్థితులను, వాహనాల స్థానాలను పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని దర్యాప్తు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏసీపీ గారు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్‌లను తప్పనిసరిగా ఉపయోగించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన కేసును నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పాలకుర్తి పోలీసులు తెలిపారు.

# అఖిలపక్ష జేఏసీ ఉద్యమ కార్యాచరణ సిద్ధం

రోడ్లు, విద్య, వైద్యం సహా మండల సమస్యల పరిష్కారమే లక్ష్యం

తిర్యాణి, **జూలై 24 నిజం న్యూస్:** తిర్యాణి మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అఖిలపక్ష జేఏసీ రెండో సమావేశంలో ఉద్యమ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు జేఏసీ చైర్మన్ మడావి గుణవంత్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్లు, విద్య, వైద్యం, తాగునీరు, రవాణా తదితర సమస్యలపై సమగ్రంగా చర్చించి, శాంతియుతంగా దశలవారీ ఉద్యమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ జేఏసీ రాజకీయ పార్టీలకు, కులాలకు అతీతంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, యువత, మేధావులు, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో దీర్ఘకాలిక ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జేఏసీ గౌరవ అధ్యక్షులు కుర్సెంగా మోతిరాం, జువ్వాజీ అనిల్ గౌడ్, కోశాధికారి బొమ్మగోని శంకర్, కో-కన్వీనర్లు వేద్మా భగవంత్ రావు, మడావి నర్సింగ్ రావు, సలహాదారులు ఆడ తను, వేద్మా నరేష్‌తో పాటు జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఇస్లావత్ కళావతి మృతి బాధాకరం

బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసిన బీఆర్ఎస్ మాజీ ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్ రెడ్డి



చందంపేట, **జూలై 24 నిజం న్యూస్:** చందంపేట మండలం ముడుదండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని బోడబండ తండాకు చెందిన ఇస్లావత్ కళావతి మృతి అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ చందంపేట మండల మాజీ ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్ రెడ్డి అన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కళావతి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం ఆమె నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళావతి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజవర్ధన్ రెడ్డి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు కష్టసుఖాల్లో అండగా నిలవడం యాసాని రాజవర్ధన్ రెడ్డి ప్రత్యేకత అని కొనియాడారు. బాధిత కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడుదండ్ల సర్పంచ్ ఇస్లావత్ వెంకట్రామ్, ఇప్ప గోపాల్ రెడ్డి, పానగంటి శ్రీధర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొని ఇస్లావత్ కళావతికి ఘనంగా నివాళులర్పించారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
శనివారం 25- 07 - 2026

## ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..
## జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..!



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కొత్త ఉద్యోగ ఆఫర్లను స్వీకరించడం అనేది ఇంజినీరింగ్ విద్యార్థులకు కలగా ఉంటుంది. ఆఫర్ రాగానే తమ లైఫ్ సెట్ అయిపోయినట్లే అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీతో పాటు ఫ్రెండ్స్‌కు ఈ విషయాన్ని చెప్పి ఆనందపడుతూ ఉంటారు. అయితే జాయినింగ్ రోజునే సారీ మీ ఆఫర్ రిజెక్ట్ చేశామని మెసేజ్ వస్తే ఆ విద్యార్థి పరిస్థితి ఎలా ఉంటుంది? ఇప్పటికే విషయాన్ని అందరికీ చెప్పిన తాను నలుగురిలో తల ఎలా ఎత్తుకోవాలో? అనే అవమాన భారంతో చాలా మంది కుమిలి పోతున్నారు. ఈ విషయాన్ని పక్కనపెడితే ఇప్పటికే ఉద్యోగం చేస్తున్న వారు మంచి భవిష్యత్ కోసం వన్ మంత్ నోటీస్ ఇచ్చి కొత్త ఉద్యోగంలో చేరుదామనుకుంటే ఈ రివోక్ లెటర్ మానసికంగా కుంగదిస్తుంది. ఐఐటీ బాంబే విద్యార్థి ప్రసాద్ చౌరే అనే విద్యార్థికి ఇలాంటి కష్టమే వచ్చింది. గత సంవత్సరం డిసెంబర్‌లో, క్యాంపస్ ప్లేస్‌మెంట్ సమయంలో చౌరేకు బిజినెస్ అనలిస్ట్‌గా ఆఫర్ వచ్చింది. అతని ఆన్‌బోర్డింగ్ పత్రాలను సేకరించిన కంపెనీ నుంచి అధికారిక ఆఫర్ లెటర్‌ను పొందడమే కాకుండా డ్యూయల్ ఎంప్లాయిమెంట్‌ను నిషేధిస్తూ ఒక ప్రకటనపై సంతకం చేశాడు. జూన్ 2న చేరడానికి కొన్ని రోజుల ముందు చౌరే తన ఆన్‌బోర్డింగ్ వాయిదా గురించి సందేశం అందుకున్నాడు. చేంజ్ ఇన్ రిక్వైర్‌మెంట్స్ ఫర్ ఫ్యూచర్ బిజినెస్ అని మెన్షన్ చేస్తూ అతడికి మెయిల్ వచ్చింది. దీంతో కంగుతినడం అతని వంతు అయ్యింది. కలల ఉద్యోగం గురించి అందరికీ చెప్పానని చివరకు ఇలా అయ్యిందని వాపోయాడు. తోటి లింక్డ్ఇన్ వినియోగదారులు కామెంట్స్‌లో విభాగానికి వెళ్లి చౌరేకు మద్దతు తెలిపారు. మరికొందరు చివరి క్షణంలో ఇలాంటి రద్దులు ఎలా సాధారణ పద్ధతిగా మారాయో? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో కంపెనీ ఆఫర్లను రద్దు చేయడం అనేది ఒక సాధారణ ధోరణిగా మారుతోంది. అయితే చేసేదేమి లేదని భవిష్యత్‌పై ఆశావాద దృక్పథాన్ని కొనసాగిస్తూ, ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన సూచనలను అందించమని అభ్యర్థిస్తూ ప్రసాద్ చౌరా తన పోస్ట్‌ను ముగించారు.ఐఐటీ విద్యార్థులకు కొత్త కష్టం..జాయినింగ్ రోజునే ప్లేస్‌మెంట్ ఆఫర్ రిజెక్ట్..! ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ ఆఫర్ అంటే ఎంతో గొప్ప విషయం. చదువు పూర్తికాక ముందే ఉద్యోగం పొందడం వారికి చాలా ఆనందాన్ని ఇస్తుంది. అయితే జాయినింగ్ తేదీనే ఆ ప్లేస్‌మెంట్ ఆఫర్ రివోక్ చేస్తున్నారని ముంబై ఐఐటీ విద్యార్థులు వాపోతున్నారు. ఉద్యోగం వచ్చిందనే ఆనందం లేకుండా పోతుందని బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్లేస్‌మెంట్స్ విషయంలో జరుగుతున్న అన్యాయం గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

## వినియోగదారులకు గూడ్‌న్యూస్..
## కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు




గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి.. విపరీతంగా పెరుగుతున్న వంట నూనె ధరలు సామాన్యుల వంటగది బడ్జెట్‌ను పెంచేస్తున్నాయి. సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. వంటగదిలో ఉపయోగించే నూనె మరింత ఖరీదైనదిగా మారింది. కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించే వార్తను అందించింది. ముడి వంట నూనెలపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం ని ప్రభుత్వం 20% నుండి 10%కి తగ్గించింది. ఈ తగ్గింపు ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌పై వర్తిస్తుంది.

### ముడి చమురుపై సుంకాన్ని ఎందుకు తగ్గించారు?

గత కొన్ని నెలలుగా వంట నూనెల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. 2024 సెప్టెంబర్‌లో ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని పెంచింది. ఇది దేశీయ పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ఉంది. కానీ ఈ నిర్ణయం వ్యతిరేక ప్రభావాన్ని చూపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు కూడా పెరిగాయి. రెండింటి మిశ్రమ ప్రభావం భారతదేశంలో వంట నూనెల ధరలు మరింత పెరిగాయి. సామాన్యుడి వంటగదిలో గందరగోళం నెలకొంది. ప్రజలు నూనె బాటిల్ కొనడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించే పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ముడి వంట నూనెలపై కస్టమ్స్ సుంకాన్ని 20% నుండి 10% కు తగ్గించాలని నిర్ణయించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా ముడి పొద్దుతిరుగుడు, సోయాబీన్, పామాయిల్‌లకు వర్తిస్తుంది. ఈ నూనెలను భారతదేశంలో వంట కోసం విస్తృతంగా ఉపయోగిస్తారు. ఈ చర్య చమురు ధరలను తగ్గిస్తుందని, వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ఇప్పుడు ముడి చమురు, శుద్ధి చేసిన చమురు మధ్య సుంకంలో తేడా 8.75% నుండి 19.25%కి పెరగడం అంటే ఏమిటో అర్థం చేసుకుందాం. సరళంగా చెప్పాలంటే, ముడి నూనె అంటే నేరుగా దిగుమతి చేసుకుని శుద్ధి చేయని ఆయిల్. మరోవైపు శుద్ధి చేసిన నూనె అంటే ఇప్పటికే ప్రాసెస్ చేసినది. అలాగే ప్రత్యక్ష వినియోగానికి సిద్ధంగా ఉండేది. గతంలో ముడి ఆయిల్, శుద్ధి చేసిన ఆయిల్ మధ్య సుంకంలో వ్యత్యాసం 8.75% మాత్రమే. అంటే, శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకోవడం అంత ఖరీదైనది కాదు. కానీ ఇప్పుడు ప్రభుత్వం ముడి చమురుపై సుంకాన్ని తగ్గించి ఈ వ్యత్యాసాన్ని 19.25%కి తగ్గించింది. దీని కారణంగా కంపెనీలు ఇప్పుడు ముడి ఆయిల్ దిగుమతి చేసుకుని భారతదేశంలోనే శుద్ధి చేయడానికి ఇష్టపడతాయి. ఇది దేశంలో శుద్ధి పరిశ్రమను పెంచుతుంది. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అలాగే శుద్ధి చేసిన నూనెల దిగుమతి తగ్గుతుంది. అలాగే, ముడి ఆయిల్ ధర తగ్గింపు కారణంగా శుద్ధి చేసిన నూనె ధర కూడా తగ్గవచ్చు. వినియోగదారులకు గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు

## విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో
## ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ ఎంత?




28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్.. భారతదేశంలో కేసులు ఎదుర్కొంటున్న సమయంలో దేశం విడిచి పారిపోయిన వ్యక్తులలో విజయ్ మాల్యా ఒకరు. ఆయన ఒక తెలివైన వ్యాపారవేత్త, క్రీడాభిమాని. రాజకీయ అనుభవజ్ఞుడు. కింగ్ ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూసివేత తర్వాత మాల్యా దురదృష్టం ప్రారంభమైంది. ఆర్థిక అవకతవకలు, రుణాలు తిరిగి చెల్లించకపోవడం వంటి కొన్ని తీవ్రమైన ఆరోపణలను ఆయన ఎదుర్కొన్నారు. 2016లో దేశం విడిచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. విజయ్ మాల్యా చెప్పిన దాని ప్రకారం, బ్యాంకుల నుండి అతను పొందిన రుణాలు రూ.4,000 కోట్ల కంటే కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. వడ్డీ అంతా కలిపితే రూ.6,203 కోట్లు అవుతుంది. అయితే ప్రభుత్వం అతని ఆస్తులను స్వాధీనం చేసుకుని రూ.14,131.60 కోట్లు రికవరీ చేసినట్లు తెలుస్తోంది. అయితే తాను తీసుకున్న దానికంటే ఎక్కువ రికవరీ చేసినట్లు మాల్యా ఆరోపణ. భారతదేశంలో విజయ్ మాల్యాకు చెందిన అనేక ఆస్తులను బ్యాంకులు జప్తు చేశాయి. అయితే, విజయ్ మాల్యాకు ఇప్పటికీ అపారమైన ఆస్తులు ఉన్నాయి. విజయ్ మాల్యాకు భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వ్యాపారాలు ఉన్నాయి. ఫోర్బ్స్ ది ఇండిపెండెంట్ ప్రకారం.. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు %ఖూా% జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా నికర విలువ 2013లో 750 మిలియన్ల నుండి జూలై 2022 నాటకి1.2 బిలియన్లకు పెరిగింది. అయితే, అతని ఎయిర్‌లైన్ సామ్రాజ్యం ఆర్థిక పతనం, చట్టపరమైన సవాళ్లు మాల్యాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాయి. 28 సంవత్సరాల వయసులో మాల్యా యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ చైర్మన్ అయ్యాడు. తన వ్యాపారాన్ని మద్యం, విమానయాన సంస్థలు, రియల్ ఎస్టేట్, క్రీడలలో పెట్టుబడి పెట్టాడు. దీని ద్వారా అతను తన బ్రాండ్ విలువను పెద్ద ఎత్తున పెంచుకున్నాడు. ఫార్ములా 1లో స్పాన్సర్‌షిప్ ఒప్పందాలతో అతను ఒక ప్రధాన వ్యాపారవేత్తగా ఎదిగాడు. అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజాలో విజయ్ మాల్యాకు ఒక పెంట్ హౌస్ ఉందని, దీనిని 2010లో 2.4 మిలియన్లకు కొనుగోలు చేశారని తెలుస్తోంది. దీనితో పాటు, అతను ఒకే భవనంలో మూడు లగ్జరీ కాండోలను కలిగి ఉన్నాడని మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది. ఈ లగ్జరీ కాండోలలో రెండు తన కుమార్తెతో కలిసి కొనుగోలు చేశాడు. దీనికి తోడు, అతను ఫ్రాన్స్‌లోని లే గ్రాండే జార్డిన్ ఎస్టేట్‌ను కలిగి ఉన్నాడు, ఇది కేన్స్ సమీపంలోని సెయింట్-మార్గరైట్ ద్వీపంలో ఉంది.

**విజయ్ మాల్యా ప్రస్తుతం కలిగి ఉన్న కొన్ని ఆస్తులు:**

లండన్‌లోని 19వ శతాబ్దపు, చాలా ప్రతిష్టాత్మకమైన భవనం అయిన కార్న్‌వాల్ టెర్రస్‌లోని 18, 19 ప్లాట్లలో ఆస్తులు. బ్రిటన్‌లోని హెర్ట్‌ఫోర్డ్‌షైర్‌లో లేడీవాక్ మాన్షన్. ముంబైలోని నేపియన్ సీ రోడ్‌లోని ఒక బంగ్లా బెంగళూరులోని కింగ్‌ఫిషర్ టవర్‌లోని ఒక పెంట్ హౌస్ అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒక భవనం అమెరికాలోని న్యూయార్క్‌లోని ట్రంప్ ప్లాజా పెంట్‌హౌస్ ఫ్రాన్స్‌లోని సెయింట్-మార్గరీట్ ద్వీపంలో లే గ్రాండ్ జార్డిన్ ఎస్టేట్

## వాహనదారులకు షాక్.. కొత్త ట్రాఫిక్ రూల్స్.. ఈ తప్పు చేస్తే రూ.25 వేల జరిమానా..?



ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి.. భారతదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు అతిపెద్ద కారణం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడమే. ప్రజలు అతివేగంతో నడపడం, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ వాడటం, హెల్మెట్ ధరించకపోవడం లేదా మద్యం సేవించి వాహనం నడపడం వంటి తప్పులు చేస్తారు. వీటిపై ప్రభుత్వం భారీ జరిమానాలు విధిస్తుంది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను మరింత కఠినతరం చేసింది. 2025 నుండి దేశవ్యాప్తంగా కొత్త ట్రాఫిక్ చలాన్ నియమాలు అమల్లోకి వచ్చాయి. వీటిలో చాలా పాత నియమాలు మరింత కఠినతరం అయ్యాయి. ఇప్పుడు రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అలాంటి తప్పు చేయడం వల్ల మీకు భారీగా నష్టం వాటిల్లుతుంది.

**తాగి వాహనం నడపడం ఖరీదైనది:**

కొత్త నిబంధనల ప్రకారం.. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే, మొదటిసారి రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. అదే వ్యక్తి మళ్ళీ అదే తప్పు చేస్తే జరిమానా రూ.15,000 వరకు ఉండవచ్చు. జైలు శిక్ష 2 సంవత్సరాల వరకు పెరగవచ్చు.

**ఇప్పుడు రెడ్ లైట్ దాటితే రూ. 5000 జరిమానా:**

మీరు సిగ్నల్‌ను క్రాస్ చేసినట్లయితే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అందుకు మీరు రూ. 5,000 చలాన్ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ జరిమానా రూ. 500 మాత్రమే.గూడ్‌న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం.. తగ్గనున్న వంట నూనె ధరలు మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తులం ధర ఎంతో తెలుసా..? భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతంటే డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే షాకవుతారు అతి వేగంగా నడిపితే..

**అదనపు లగేజీని తీసుకెళ్తే భారీ జరిమానాలు:**

నిర్దేశించిన వేగం కంటే వేగంగా వాహనం నడిపితే రూ.5,000 వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో ట్రక్కు లేదా వాణిజ్య వాహనం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ వస్తువులను తీసుకువెళితే రూ.20,000 కంటే ఎక్కువ జరిమానా విధించబడుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే.. ఇప్పుడు మీరు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే మీరు రూ. 5,000 జరిమానా చెల్లించాలి. అయితే మీకు డిజిలాకర్ లేదా ఎంపరివాహన్ యాప్‌లో చెల్లుబాటు అయ్యే డీఎల్ ఉన్న సరిపోతుంది. పొల్యూషన్ సర్టిఫికేట్ లేకుంటే జరిమానా: వాహనం నుంచి వచ్చే పొగను నియంత్రించడానికి పియుసి సర్టిఫికేట్ తప్పనిసరి. మీ దగ్గర అది లేకపోతే, మీకు రూ. 10,000 జరిమానా, 6 నెలల జైలు శిక్ష విధించవచ్చు. దీనితో పాటు సమాజ సేవను కూడా ఆదేశించవచ్చు.

**సీట్ బెల్ట్ పెట్టుకోనందుకు చలాన్:**

ఇప్పుడు డ్రైవర్ మాత్రమే కాదు, కారులోని ప్రయాణికులందరూ సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి. ముందు కూర్చున్నా, వెనుక కూర్చున్నా, సీట్ బెల్ట్ ధరించకపోతే రూ.1,000 జరిమానా విధించబడుతుంది. బైక్‌పై ముగ్గురు ప్రయాణించినా జరిమానా: ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కూర్చుని ఉన్నట్లు తేలితే, వెయ్యి రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. హెల్మెట్ లేకుండా బైక్ నడిపినా.. గతంలో హెల్మెట్ ధరించకపోతే రూ.100 జరిమానా ఉండేది. ఇప్పుడు దానిని రూ.1,000కి పెంచారు. అలాగే, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్‌ను కూడా 3 నెలల పాటు సస్పెండ్ చేయవచ్చు.

**మైనర్ వాహనం నడిపితే కఠిన శిక్ష:**

మైనర్ వాహనం నడుపుతూ పట్టుబడితే, అతని తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు రూ.25,000 జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. దీనితో పాటు ఆ వాహనం రిజిస్ట్రేషన్ 1 సంవత్సరం పాటు రద్దు చేస్తారు. ఆ మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వచ్చేలోపు డ్రైవింగ్ లైసెన్స్ లభించదు.మొబైల్ వాడకంపై కఠినతరం:

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం ఇప్పుడు మరింత తీవ్రమైన నేరంగా పరిగణిస్తారు. దీని వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా రెట్లు పెరుగుతాయి. అందుకే దీనికి రూ.5,000 వరకు జరిమానా విధించవచ్చు.

## గుడ్‌న్యూస్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్ ఆఫర్.. జూన్ 30 వరకే అవకాశం!











మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది.. మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన 6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు.మారుతి సుజుకి జూన్ నెలకు తన కస్టమర్ల కోసం ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఈసారి కంపెనీ ప్రీమియం 6-సీటర్ 6 పై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ నెలలో నెక్సా పోర్ట్‌ఫోలియోలో చేర్చిన6 కొనుగోలుపై వినియోగదారులు రూ.25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు.


ఈ డిస్కౌంట్ ఎక్స్ఛేంజ్ బోనస్ రూపంలో ఉంటుంది. ఇది అన్ని వేరియంట్లపై వర్తిస్తుంది. అయితే ప్రస్తుతం ఈ కారుపై క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ స్కీమ్ లేదా కన్స్యూమర్ ఆఫర్ అందుబాటులో లేవు. దీని ధర గురించి మాట్లాడుకుంటే, 6 ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర రూ. 11.84 లక్షలు. మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.మారుతి 6 శక్తివంతమైన పనితీరు కోసం తాజా 1.5-లీటర్ డ్యూయల్ జెట్ పెట్రోల్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంది. ఇది మెరుగైన మైలేజ్, సున్నితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 114 శక్తిని, 137 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్‌తో పాటు ప్యాడిల్ షిఫ్టర్‌లతో కూడిన 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను పొందుతుంది. ఈ ప్రీమియం జీటా, ఆల్ఫా, ఆల్ఫా ం వంటి ట్రిమ్‌లలో లభిస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది. మారుతి సుజుకి తన ఇతర ప్రీమియం కార్లలోని అనేక ఉత్తమ ఫీచర్స్‌ను 6లో అందించింది. ఇది దీనిని హైటెక్, ఫంక్షనల్ గా చేస్తుంది. దీనికి 360-డిగ్రీ కెమెరా ఉంది. ఇది ఇరుకైన ప్రదేశాలలో పార్కింగ్, డ్రైవింగ్‌ను సులభతరం చేస్తుంది. దీనితో పాటు, కారులో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. ఇది కి మద్దతు ఇస్తుంది.

## ఓలా ఈవీ బైక్‌పై మతిపోయే ఆఫర్.. అదేంటో తెలుసుకోవాల్సిందే..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతుంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్లను ప్రజలు ఎక్కువగా ఆదరిస్తున్నారు. అయితే క్రమేపి బైక్ లవర్స్ కూడా ఈవీ వైపు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ ఓలా రోడ్ స్టర్ పేరుతో ఈవీ బైక్‌ను లాంచ్ చేసింది. తాజాగా ఆ బైక్‌పై నమ్మశక్యం కానీ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రముఖ ఈవీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ తన రోడ్‌స్టర్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ రూ.10,000 విలువైన ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రకటించింది . ఈ ఆఫర్‌లో కంపెనీ బ్యాటరీ ప్యాక్ కోసం ఉచిత ఎక్స్‌టెండెడ్ వారెంటీ, ఫ్రీ మూవ్ ఓఎస్ ప్లస్‌తో పాటు అవసరమైన ఫ్రీ మెయిన్‌టెనెన్స్ సేవలను అందిస్తోంది. ఈ ఆఫర్ మొదటి 5,000 మంది కస్టమర్లకు మాత్రమే వర్తిస్తుందని షరతు పెట్టింది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ కోసం 'ఎసెన్షియల్ కేర్' ప్యాకేజీలో మోటార్ సైకిల్ భద్రత, గరిష్ట పనితీరును నిర్ధారించడానికి కీలకమైన భాగాలను కవర్ చేసే 18 పాయింట్ల తనిఖీ ఉంటుంది. ఈ సర్వీసింగ్ ద్వారా బ్రేక్లు, టైర్లు, యాక్సిల్ మరిన్ని వంటి కీలక భాగాలను చెక్ చేస్తారు. అదనంగా రియల్ ప్రొడెక్ట్స్ వినియోగానికి హామీ ఇస్తుంది. అలాగే సర్టిఫైడ్ నిపుణుల నైపుణ్యం ద్వారా మద్దతు ఇస్తుంది. ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ అన్ని వేరియంట్లలో 4.3 అంగుళాల ఎల్‌సీడీ ఇన్స్ట్రుమెంట్ డిస్‌ప్లేతో ఆకట్టుకుంటుంది. బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్, రివర్స్ మోడ్, క్రూయిజ్ కంట్రోల్ వంటి కీలకమైన ఫీచర్లను ఈ స్క్రీన్ ద్వారా పొందవచ్చు. అందువవల్ల రోజువారీ రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. భద్రత, సాంకేతికత పరంగా, ఓలా ప్రతి మోడల్ బ్రేక్-బై-వైర్ టెక్నాలజీ మరియు టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ కూడా అందుబాటులో ఉంటుంది. రోడ్లస్టర్ ఎక్స్ సమతుల్య ప్రయాణం కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్క్, డ్యూయల్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది. ఓలా రోడ్లస్టర్ ఎక్స్‌ను మూడు బ్యాటరీ శక్తితో నడిచే వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి. అన్నీ ఒకే 7 కేడబ్ల్యూ మిడ్-మౌంటెడ్ మోటారుతో మద్దతు ఇస్తుంది. బేస్ వేరియంట్ (2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ) రూ.74,999 ధరతో వస్తుంది. అలాగే ఈ బైక్‌ను ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే 140 కి.మీ మైలేజ్ ఇస్తుంది. మిడ్-వేరియంట్ 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 84,999గా ఉంటే 196 కి.మీ.ల మైలేజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ 4.5 కడబ్ల్యూహెచ్ బ్యాటరీతో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రీమియం మోడల్ ధర రూ.94,999గా ఉంది. అలాగే ఈ బైక్ 252 కి.మీ. మైలేజ్ అందిస్తుంది.

## ఔషధానికి ఏఐ దన్ను




లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది.అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పులూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ఫ్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్లు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. అంతర్జాతీయ స్థాయికి.. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.